www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 24-4- 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

## కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుంది

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ:** కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుందని, 2 లేదా 3 సీట్లు బీజేపీ గెలుస్తుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అంతేకాకుండా.. బీఆర్ ఎస్‌కు ఒక్క సీటు కూడా రావడం కష్టమే అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా 2వ పేజిలో..

## మోడీనీ విమర్శించే స్థాయి

# రేవంత్ రెడ్డికి లేదు



- సూర్యుని మీద అమ్మితే నీ మొహం పైనే పడుతుంది
- భువనగిరి కోట పై కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యం
- బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ ర్యాలీలో ఎంపీ లక్ష్మణ్





**హైదరాబాద్ :** మా అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ర్యాలీకి వచ్చిన ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ రాజ్యసభ డా.లక్ష్మణ్.ఆయన బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండుటెండను సైతం లెక్క చేయకుండా భువనగిరి కోట పై కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సిద్ధమయ్యారన్నారు. అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టాను సారంగా మాట్లాడుతున్నాడన్నారు. మోడీ నీ విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డి కి లేదని ఆయన వ్యాఖ్యానించారు. సూర్యుని మీద అమ్మితే నీ మొహం పైనే పడుతుంది అనే విషయం రేవంత్ రెడ్డి తెలుసుకోవాలన్నారు లక్ష్మణ్. అంతేకాకుండా..'మచ్చ లేని నాయకుడు నరేంద్ర మోడీ.. ప్రపంచం గర్వపడే నాయకుడు నరేంద్ర మోడీ.. కాంగ్రెస్ పార్టీ కి మోదీని విమర్శించే అవకాశం లేక మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. ఎగిరెగిరి పడుతున్న రేవంత్ రెడ్డి కి మీ ఓటు హక్కుతో కర్రు కాల్చి వాత పెట్టీ భువనగిరి ఖిల్లా రుచి చూపించాల్సిన అవసరం ఉంది.. 2వ పేజిలో..

## 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద

# తీవ్ర వ్యతిరేకత

- 6 గ్యారంటీల్లో హామీల అమలులో విఫలమైంది
- అర్హులైన రైతులందరికీ రైతు బంధు ఎక్కడ?
- ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్:** 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, డిసెంబర్ 9 తేదీన 6 గ్యారంటీల్లో 13 హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రైతు బంధు ఆపిన ఘనులు వీళ్ళే అని ఆయన అన్నారు. రుణమాఫీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. అర్హులైన రైతులందరికీ రైతు బంధు వచ్చిందని నిరూపిస్తే.. మా ఎంపీ అభ్యర్థిని ఎన్నికల బరి నుంచి తప్పిస్తా అని జగదీష్ రెడ్డి అన్నారు. 2వ పేజిలో..

## బలరాం నాయక్‌కి మావోయిస్టులు

# సహకరించాలి

### తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు



**భద్రాచలం:** మహబూబాద్ పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కి మావోయిస్టులు కూడా సహకరించి గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంచల కామెంట్ చేశారు. భద్రాచలంలో కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ కార్యకర్తల సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ భద్రాచలంలో అనేక అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు చంపుతామని బెదిరించినప్పటికీ అభివృద్ధి పనులు చేశామని తుమ్మల నాగేశ్వర చెప్పారు. ప్రాణాలకు లెక్క చేయకుండా పరిపాలన అందించామన్నారు. ఎప్పుడూ కూడా అభివృద్ధిని ఆపలేదని పేర్కొన్నారు. భద్రాచలంలో కమ్యూనిస్టులు గెలుపొందిన సమయంలో కూడా అభివృద్ధిని మిగతా 2వ పేజిలో..

## ఇందిరమ్మకు ఉన్న చరిత్ర..

# మోడీ, అమిత్ షాలకు ఉందా?

### మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి



**హైదరాబాద్ :** ఇందిరమ్మకు ఉన్న చరిత్ర మోడీ, అమిత్ షాలకు ఉందా? అని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. ఈ దేశానికి అన్నీ చేసిన రాహుల్ గాంధీ కుటుంబాన్ని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు నిందిస్తున్నారని మండిపడ్డారు. దేశానికి కాంగ్రెస్ ఏం చేసింది అని మాట్లాడుతున్నాయి.. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు కాబట్టే.. కేసీఆర్ సీఎం అయ్యాడు.. కేసీఆర్ కుటుంబం అంతా సెట్ అయ్యిందని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్ ఏం చేసింది అనేది ఊత పదం అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమైక్య రాష్ట్రానికి కేసీఆర్ సీఎం అయ్యేవాడా..? అని ప్రశ్నించారు. ఇందిరా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆరేళ్ళ జైలు శిక్ష అనుభవించారని గుర్తు చేశారు. బీజేపీ నేతలకు ఈ చరిత్ర ఉందా..? మోడీ..అమిత్ షాలకు ఉందా ఇందిరమ్మకు ఉన్న చరిత్ర అని ప్రశ్నించారు. అమిత్ షా.. జైలుకు ఎందుకు వెళ్ళాడో అందరికి తెలుసన్నారు. కేసీఆర్ జైల్లో ఒక్క రోజు కూడా ఉండలేకపోయారు. ఒక్కరోజుకే కాళ్ళు చేతులు 2వ పేజిలో..

## హైదరాబాద్‌లో

# అగ్ని ప్రమాదం

### కాలి బూడిదైన 16 కార్లు



**హైదరాబాద్:** వేసవి కాలం వచ్చిందంటే చాలు.. అగ్ని ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతుంది. మండే భానుడు.. అగ్ని దేవుడిని ఆకర్షిస్తాడేమో తెలియదు కానీ వేసవిలో మాత్రం అగ్ని ప్రమాదాల సంఖ్య భారీగా ఉంటుంది. కొన్ని సార్లు వీటి వల్ల ప్రాణనష్టం సంభవిస్తే.. చాలా సందర్భాల్లో మాత్రం ఊహించని రీతిలో ఆస్తి నష్టం వాటిల్లుతుంది. కోట్ల రూపాయల విలువైన సొత్తు అగ్నికి ఆహుతై.. బూడిద మిగులుతుంది. ఇక తాజాగా భాగ్యనగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన వల్ల లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. ఎందుకంటే ప్రమాదంలో 16 కార్లు బూడిదయ్యాయి. దాంతో భారీ ఆస్తి నష్టం ఏర్పడింది. 2వ పేజిలో..

# హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదం

ప్రమాదం వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా వరుస అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటూ.. భాగ్యనగర వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వేసవి ప్రారంభం అయిన దగ్గర నుంచి నగరంలో నిత్యం ఎక్కడో ఓ చోట అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాలను నివారించడానికి ఎన్ని చర్యలు చేపట్టినా.. ముందు జాగ్రత్తలు పాటించినా సరే.. అగ్ని ప్రమాదాలు మాత్రం ఆగటం లేదు. ఇక తాజాగా.. హైదరాబాద్ యూసఫ్‌గూడలో మంగళవారం తెల్లవారుఝామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సెకండ్ హ్యాండ్ కార్లు విక్రయించే 'నాని కార్స్' గ్యారేజీలో ఈ అగ్ని ప్రమాదం వెలుగు చూసింది. ఘటన చోటు చేసుకున్న గ్యారేజీలో మొత్తం 20 కార్లు ఉండగా.. వాటిల్లో 16 కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటల్ని అదుపులోకి తీసుకొచ్చారు. కార్ గ్యారేజీ పక్కనే పక్కనే నివాస భవనాలు ఉండటంతో.. మంటలు అటు వ్యాపించి.. వాటికి అంటుకోకుండా నివారణ చర్యలు తీసుకున్నారు. 20 కార్లలో 16 కార్లు కాలి బూడిదవ్వగా.. మరో నాలుగు కార్లకు నిప్పంటుకోకుండా అగ్ని మాపక సిబ్బంది చర్యలు తీసుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగినట్లు అగ్ని మాపకశాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి



ప్రమాదం జరగలేదని.. ప్రాణ నష్టం వాటిల్లలేదని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీసే పనిలో ఉన్నారు. ఇక కొన్ని రోజుల క్రితం నాగర్ కర్నూలు జిల్లాలోనూ భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఫుట్‌పాత్ పక్కనే ఉండే 5 దుకాణాలు అగ్ని ఆహుతయ్యాయి. రాత్రి సమయంలో ప్రమాదం జరగటంతో ఎలాంటి ప్రాణ నష్టం చోటు చేసుకోలేదు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు షాపు యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మకు ఉన్న చరిత్ర.. మోడీ, అమిత్ షాలకు ఉందా?

కొట్టుకున్నారని అన్నారు. దళితులకు,గిరిజనులకు భూములు పంచిన చరిత్ర ఇందిరమ్మదన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇచ్చిన భూముల పైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. మోడీ కానీ, కేసీఆర్ కానీ ఒక్క ఇంచు భూమి అయినా ఇచ్చారా..? అని ప్రశ్నించారు. బ్యాంకులను జాతీయం చేశారు ఇందిరమ్మ.. ప్రతీ ఊర్లో బ్యాంకులు ఉన్నాయంటే ఇందిరమ్మే కారణం కాదా? రోటీ.. కపడా.. మకాన్.. నినాదంతో ప్రతీ పేద ఇంటికి ఇందిరమ్మ పేరు వెళ్ళిందన్నారు. బీహెచ్ఈఎల్, ఐడీపీఎల్, హెచ్ఏఎల్, హెచ్ఎంటీ, బీడీఎల్, హెచ్ సీఎల్, సీఎస్ఐఆర్, ఈసీఐఎల్, డీఆర్డీఎల్, లాంటి సంస్థలు పెట్టింది ఇందిరమ్మ అన్నారు. ఇప్పుడున్న యువత చరిత్ర తెలుకోవాలన్నారు. భజరంగ్ దళ్ పాటకు దుంకుడు కాదు.. ఇందిరమ్మ పరిశ్రమలు పెడితే.. మోడీ మూసేస్తున్నాడని మండిపడ్డారు. పేదలు బతకాలని సంజీవిని లాంటి పరిశ్రమలు ఇందిరమ్మ పెడితే.. మోడీ అమ్మకానికి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నిటినీ ప్రయివేట్ పరం చేస్తున్నాడని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ అమ్మేశారని, జనం ది కూడా తప్పే.. ఇవన్నీ ప్రశ్నించక పోవడం జనం తప్పే అన్నారు. పాకిస్థాన్ తో ఇందిరమ్మ యుద్ధం చేసి గెలిచారని గుర్తుచేశారు. పుల్వామా లో దాడి చేస్తే మోడీ నిద్రలో ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాజ్ పాయ్.. ఇందిరమ్మను అపర కాళీ అన్నాడని, నిబద్ధత కలిగిన నాయకుడు వాజ్ పాయ్ అన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్లో కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం



**అల్వాల్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్)** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్లోమంగళవారం ,మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపించాలని కోరుతూ మచ్చ బొల్లారం డివిజన్ డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ శాసనసభ్యులు శ్రీ మైనంపల్లి హన్మంత్ రావు ఆదేశాల మేరకు, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ తీసుకువచ్చేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికునిలా పనిచేయాలని కోరారు. మచ్చ బొల్లారం గణేష్ టెంపుల్ నుండి రెడ్డి బస్తి, హరిజన బస్తి, కుమ్మరి బస్తి, కటిక బస్తి, తెనిగా బస్తి, బొబ్బిలి రంగా రెడ్డి కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్, ఆఫ్సార్, శ్రీనివాస్ గౌడ్, సిద్దుల ప్రకాష్ వెంకట్రాములు,నవీన్, విజయలక్ష్మి, సంపత్ యాదవ్, వెంకటేష్, గౌస్, దేవా, విష్ణు, నాజిర్, రాజేందర్, శశాంక్ బస్తి వాసులు పాల్గొన్నారు

## రామభక్త హనుమాన్ జయంతి వేడుకలు

**అల్వాల్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్)**
అల్వాల్ లో వాడవాడలా భక హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అల్వాల్ డివిజన్ రాజీవ్ వీకర్ సెక్షన్ లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్. కు ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబి రవి, వెంకటేష్ గౌడ్ ,హనుమంతు, అష్రల్ ,భక్తులు పాల్గొన్నారు

## బనియాస్ట్ హ్యాండ్ వెల్నెస్ సెంటర్ ప్రారంభించిన కార్పొరేటర్



**అల్వాల్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్)**
ఓల్డ్ అల్వాల్ లో బనియాన్ అండ్ వెల్నెస్ సెంటర్ ప్రారంభించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, నిర్వాహకులు శివకుమార్ , ప్రీతి .మహిళలకు శిరోజాలు, ముఖ సౌందర్యం, చర్మ ,లేజర్ సంబంధించి మొదలగు వసతులు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసరాల ప్రాంతాల వారు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరారు

## మోడీనీ విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు

మతం పేరుతో కాంగ్రెస్ రాజకీయాలు చేస్తుంది.. హైదరాబాద్ లో మతోన్మాద రాజకీయాలు చేసే రజాకార్ వారసులు మజ్లిస్ పార్టీ కి కాంగ్రెస్ కొమ్ము కాస్తుంది.. మరి ఇది మతపరమైన రాజకీయం కదా అని కాంగ్రెస్ నీ నేను ప్రశ్నిస్తున్నా.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మోది సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ను ప్రవేశపెట్టాడు.. దీనితో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చడమే మోది లక్ష్యం.. బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు న్యాయం జరగాలంటే వర్గీకరణ జరగాల్సిందే అని నరేంద్ర మోదీ చెపుతున్నారు.. కుల వృత్తులు చేసుకునే వారికోసం విశ్వకర్మ యోజన పథకం మోది ప్రవేశపెట్టారు.. డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కి మోది అండగా ఉన్నాడు.. భువనగిరి అభివృద్ధి చెందాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మోది కి కానుకగా ఇస్తారని ఆశిస్తున్నాను.. భువనగిరి కోట పై కాషాయ జెండా రెపరెపలాడిస్తారని కోరుకుంటున్నాను.' అని ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

## కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుంది

సాగునీటి రంగానికి కేసీఆర్ తీరని అన్యాయం చేశారని ఆరోపించారు.ఈ నేపథ్యంలోనే ఏ ముఖం పెట్టుకొని మిర్యాలగూడ నుంచి కేసీఆర్ బస్సు యాత్ర చేపడుతున్నారని ప్రశ్నించారు. దేశంలో మత ఘర్షణలు చెలరేగేలా మోదీ మాట్లాడటం బాధాకరమని చెప్పారు.మొదటి దశ ఎన్నికల్లో ఇండియా కూటమికే ఎక్కువ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తర భారత్ లో బీజేపీ పరిస్థితి బాగాలేదన్న మంత్రి కోమటిరెడ్డి అందుకే దక్షిణ భారత్ పై ఫోకస్ పెట్టారని తెలిపారు.బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారన్న ఆయన తాను పిలిస్తే 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తారని తెలిపారు. నల్గొండ , భువనగిరిలో కేసీఆర్, కేటీఆర్ ఎంత ప్రచారం చేసిన కూడా డిపాజిట్ కూడా రాదన్నారు. ఇప్పటికైనా, కేసీఆర్ తన ప్రవర్తన మార్చుకోవాలని హితవు పలికారు. అదే విధంగా బీజేపీ ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్ రెడ్డిపై కూడా మంత్రి కోమటి రెడ్డి మండిపడ్డారు.

## 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత

జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉంది.. 2 లక్షల ఎకరాలు ఎండినందుకు ఓటు వేయాలా..? అని ఆయన ప్రశ్నించారు. మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేయటంతోనే.. తక్కువ ధరకు ధాన్యం అమ్ముల్సిన దుస్థితి అని, ఫ్లోరైడ్ పీడిత జిల్లాను ధాన్యాగారం గా మార్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. నాగార్జునసాగర్ డ్యాం మీదకు వెళ్లే ధైర్యం ఉందా అని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. టెయిల్ పాండ్ నుంచి నీరు పోతుంటే ఇద్దరు మంత్రులకు సోయి లేదని, ఇరిగేషన్ మంత్రికి.. సెక్రటరీ కేంద్రానికి లేఖ రాసింది నిజం కాదా..? అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్‌కు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉంది. పదవుల కోసం నోరు మూసుకున్న నాయకులు కాంగ్రెస్ వాళ్లు. కాంగ్రెస్ వాళ్లను తన్ని తరిమేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సాగర్ నీళ్లను దోచుకు పోతుంటే మంత్రులు టైంపాస్ చేస్తున్నారని విమర్శించారు. సాగర్ డ్యామ్ మీదకు పోయే దమ్ము వీళ్లకు లేదు. రేపు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి వీటి అన్నిటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## బలరాం నాయక్‌కి మావోయిస్టులు సహకరించాలి

ఆపకుండా చేశామన్నారు. ప్రజల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీని గెలిపించేది కోసం మావోయిస్టు బలరాం నాయక్ కి మద్దతు ఇవ్వాలని తుమ్మల నాగేశ్వర కోరారు.గతంలో మంత్రిగా పనిచేసిన సమయంలో ఎన్నో మార్లు మావోయిస్టు ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించవద్దని హెచ్చరించారు. పర్యటిస్తే చంపుతామని బెదిరించారు. ఇవాళ చస్తే రేపటి ప్రజల కోసం సేవ చేస్తూ చనిపోతే అంతకంటే సంతోషం మరొకటి లేదని, మేము వాగుల్లో వంకల్లో జీపులు వేసుకొని తిరిగామని అప్పుడు మా కోసం అమర్చిన మందు పాత్ర కూడా పేలలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిక్కచ్చిగా నిస్వార్ధంగా పనిచేస్తే మందు పాతరలు కూడా పేలవని అన్నారు. ఆయన ప్రజల కోసం పనిచేస్తున్నాడని కాబట్టి మా మందు పాత్రలు కూడా పేలడం లేదని ఆరోజు మావోయిస్టులు ప్రకటించారు. మీరు అడవుల్లో ఎవరికోసం అయితే ఉద్యమాలు చేస్తున్నారో ప్రాణాలు పరంగా పెట్టి గిరిజనులు అభివృద్ధి కోసం మీరు ఉద్యమాలు చేస్తున్నారని కాబట్టి ఆ గిరిజన అభివృద్ధి కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మీరు కూడా మాకు మద్దతు ఇవ్వాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మావోయిస్టు విజ్ఞప్తి చేశారు.

# రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్‌కి

## కొండగట్టు లో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు - తరలివచ్చిన వేలాదిమంది భక్తులు - శ్రీరామ నామస్మరణలతో పులకరించిన కొండగట్టు పరిసరాలు







**మల్యాల, ఏప్రిల్ 23( నినాదం న్యూస్):**రామ లక్ష్మణ్ జానకి జై బోలో హనుమాన్ కి, శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానానికి తరలివచ్చిన వేలాది మంది భక్తుల నినాదాలతో కొండగట్టు పరిసరాలు పులకించిపో యాయి. హనుమజ్జయంతిని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో గత మూడు రోజులుగా హనుమజ్జయంతి ఉత్సవాలు జరుగుతుండగా మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా వేలాది మంది భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని మాల విరమణ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా పురస్కరించుకొని సోమవారం సాయంత్రం నుండి వివిధ మర్గాల ద్వారా వేలాది మంది భక్తులు కొండగట్టుకు చేరుకున్నారు. కునాటుకు చేరుకున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ సిబ్బంది సకల సౌకర్యాలు కల్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భారీ ఏర్పాటు చేశారు. భక్తులు కొండపైకి చేరుకోగానే భక్తులు కోనేరు, మాల విరమణ స్వామివారి దర్శనం, కేశఖండనం, ప్రసాదం కౌంటర్ల వద్దకు సరైన విధంగా చేరుకోవడానికి సిబ్బంది మైకుల ద్వారా భక్తులకు మార్గ నిర్దేశం చేయడంతో భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహానాధికారి చంద్రశేఖర్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఉదయం నాలుగు గంటలకే ఆలయాన్ని తెరిచి భక్తులను దర్శనానికి అనుమతించారు.

**స్వామివారికి ప్రత్యేక పూజలు...** చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీ స్వామి వారి మూల విరాట్ కు పంచామృతాభిషేకం నిర్వహించారు. చందనాలంకరణ చేసి ఫలార్చన చేశారు.అనంతరం అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించి నూతన పట్టు వస్త్రాలు అలంకరించారు.మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన పట్టు వస్త్రాలంకరణ చేశారు. ఆలయ స్థానాచార్యులు కపిందర్ నేతృతంలోని అర్చక బృందం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి శోభాయాత్రలో ధూంధాం

**మహేశ్వరం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి శోభయాత్ర ఘనంగా జరిగింది. మందమల్లమ్మ చౌరస్తా, విశ్వాస్ ఆసుపత్రి, చంపాపేట్ గాంధీ స్టాచ్, చంపాపేట్ చౌరస్తా, ఐ ఎస్ సదన్ డివిజన్ చౌరస్తా, ధోబి ఘాట్ చౌరస్తా, సైదాబాద్ ఏసిపి ఆఫీస్ ఆవరణ నుండి సరూర్ నగర్ రోడ్ ప్రాంతాల మీదగా వేలాదిమంది భక్తుల ఆంజనేయ నామ నామస్మరణలతో సాగిన ఈ యాత్రలో ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సౌత్ ఈస్ట్ జోన్ హైదరాబాద్ డిసిపి జానకి ధారావత్ ఆధ్వర్యంలో గట్టి భద్రత ఏర్పాట్లు చేపట్టారు. యాత్ర వెళ్లే దారిలోని అన్ని ప్రాంతాలలో భారీ గేట్లు ముళ్ళు కంచెల్లను కూడా ఏర్పాట్లు చేశారు, ఉదయం శోభయాత్ర ప్రారంభయే సమయాన్ని కల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రాంతాలలో పాతబస్తీ ఉప్పు కూడా సైదాబాద్ మదనపేట్ భాగ్యనగరం లోని వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున యువకులు మోటర్ బైక్ లపై కాశయ్యపు జెండాలతో హాజరయ్యారు. ఈ యాత్రలో భాగంగా ఊరేగించిన భారీ అంజనేయ స్వామి విగ్రహం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది ఈ యాత్ర కొనసాగిన ప్రాంతాలన్నీ భక్తుల నినాదంతో దద్దరిల్లిపోయాయి. ఊరేగింపులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆంజనేయస్వామిని సుమరిస్తూ ఉండడంతో ఈ యాత్రలో ఆధ్యాత్మికత భక్తి వృక్షం వెలువెత్తింది యాత్ర వెళ్లిన ప్రాంతాలలో సాధన ట్రాఫిక్కు అంతర్యం కలగకుండా పోలీసులు అప్పటికప్పుడు ట్రాఫిక్ ను రక్తం నేమ్ తో మార్గాలలో దారి మళ్లించారు.



నిత్యం రద్దీగా ఉన్న సైదాబాద్ మదనపేట్ సంతోష్ నగర్ చంపాపేట్ మందమల్లమ్మ చౌరస్తా తదితర ప్రాంతాలలో శోభయాత్ర కారణంగా ట్రాఫిక్ కు అంతరయం ఏర్పడింది. పలు డివిజన్ పరిధిలోని సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ సభ్యులు నరసింహచార్యులు, శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు బాటిల్ లను అందజేశారు, ధోబి ఘాట్, సైదాబాద్ సంతోష్ నగర్ పరిధిలోని భక్తులకు లస్సి ప్యాకెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి వెంకటేశ్వర్లు, ఏసిపి లక్ష్మణ్, సంతోష్ నగర్ ఏసిపి మహమ్మద్ గౌస్, ఐ ఎస్ సదన్ సిఐ వెంకటరామయ్య, ఎస్సైలు, ట్రాఫిక్ సిఐ లు నరసింహ నాయక్, శ్రీను నాయక్, ట్రాఫిక్ ఎస్ఐలు, సంతోష్ నగర్ మాదన్నపేట్ ఐఎస్ సదన్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, నాగపురి నరసింహ చర్యలు, జర్నలిస్ట్ సింగ్, ట్రాఫిక్ సిబ్బంది మహిళలు భక్తులు యువకులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మృతిచెందిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

## వార్డు సభ్యులు రాందాస్ నాయక్



**మహేశ్వరం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** కడ్తాల్ మండలం గ్రామపం చాయతీ మైసిగండి గ్రామానికి చెందిన జటావత్ దేవా నాయక్ (68) అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం మృతి పట్ల కే. శీను నాయక్, కే. అర్జున్, జె. శ్రీను నాయక్, కిషన్ నాయక్, రాజ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాందాస్ నాయక్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు ఉన్నారు

# అంజన్న భక్తులకు మజ్జిగ పంపిణీ



**మల్యాల, ఏప్రిల్ 23(నినాదం న్యూస్)** హనుమజయంతి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానానికి తరలివచ్చిన వేలాది మంది హనుమాన్ దీక్ష స్వాములకు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి పున్నం సత్తయ్య జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎనిమిది వేల లీటర్ల మజ్జిగ ట్యాంకర్ ను పొన్నం ప్రభాకర్ పంపించగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యపు శంకర్, కంచర్ల లక్ష్మణాచారి లతో పాటు శ్రీ ఆంజనేయ స్వామి వారి భక్తుల సేవకు కరీంనగర్ నుండి వచ్చిన సల్ల అరుణ, నిమ్మ మమత, కందుల గంగాధర్, నిమ్మ మమత తదితరులు భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన వారిలో ఉన్నారు. కాగా అంతకుముందు భారతీయ జనతా పార్టీ మల్యాలమల్ల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ బిజెపి కార్యకర్తలతో కలిసి భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

# సాయుధ దళలతో కవాతు నిర్వహించిన

## కందుకూరు పోలీసులు



**మహేశ్వరం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తగూడా, దాసర్లపల్లి, దెబ్బడిగూడా , అన్నోజీ గూడా,గూడూరు, కటికపల్లి, లేమూరు గ్రామాలలో మంగళ వారం సాయంత్రం సాయుధ దళలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మగ్బుల్ జాని మాట్లాడుతూ... రాబోయే లోక్ సభ ఎన్నికలలో అందరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలి అని, డబ్బు మద్యం పంపిణి చేస్తే పోలీస్ వారికీ తెలియ పర్చాలి అని,
అరాచక శక్తుల తో అప్రమత్తంగా ఉండి శాంతి విధంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు. కవాతు నందు కందుకూరు ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ ఎస్ఐ సైదులు, ఎస్ ఐ శ్రావణ్ కుమార్ మరియు సి ఐ ఎస్ ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ రాకేష్ మీనా మరియు వారి జవాన్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## హనుమకొండ డి ఆర్ డి ఓ నాగ పద్మజ



**భీమదేవరపల్లిఏప్రిల్ 23(నినాదం న్యూస్):** పంట కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే పంటలను వ్యవసాయ విస్తరణాధికారులు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని హనుమకొండ డి ఆర్ డి ఓ నాగ పద్మజ ఆదేశించారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం వంగర, కొత్తకొండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంట కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్డిఒ మాట్లాడుతూ వడ్లలో తాలు, మట్టి లేకుండా చేసే యంత్రం ద్వారా వేరు చేసి విక్రయిస్తే రైతులకు నష్టం ఉండదని అన్నారు. గన్నీ సంచులు కొరత లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు అసౌకర్యం కలుగకుండా తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పివి నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న తరగతి గదుల మరమ్మత్తులు, హ్యాండ్ వాష్ ఏర్పాటును పరిశీలించారు. వంగర గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కలను సంరక్షించాలని, పెద్ద సంఖ్యలో పండ్ల మొక్కలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం ప్రకాష్, ఏపీవో కుమారస్వామి, ఏటీఎం దేవానంద్, పంచాయితీ కార్యదర్శులు గుడికందుల మధు, వేణుగోపాల్, ఎఇఒలు, రైతులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.



## వంగర ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి (డిఎంహెచ్) డాక్టర్ సాంబశివరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్లినిక్ లో మహిళలకు అందించే వైద్య సేవలు, దీర్ఘ కాలిక వ్యాధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భకోశ వ్యాధులు, థైరాయిడ్, షుగర్, బిపి తదితర వ్యాధులకు టి హబ్ ద్వారా నిర్వహించే వైద్య పరీక్షలు పక్కాగా నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బంది వడదెబ్బ పై ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీసారు. ఈజీఎస్ ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల తప్పకుండా పంపిణీ చేయాలన్నారు. ఆ బాధ్యతలను ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు అప్పగించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఆసుపత్రుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలకు ముఖ్యంగా ఎండలో పనిచేసే కూలీలకు వడదెబ్బ గూర్చి వివరిస్తూ ఎక్కువ నీరు తాగేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగర ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రుబీనా, డాక్టర్ రహమాన్, డాక్టర్ దినేష్ కుమార్, ఎ. రమేష్, సిబ్బంది కెఎల్ఎన్ స్వామి, సుజనా, విమల, గౌస్ పాషా, మౌనిక, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రీ హనుమాన్ శోభాయాత్ర



**చింతపల్లి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్)** శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం వేళలో స్వామివారి శోభయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన గోవిందు చక్రం విరాళంగా అందజేసిన తొమ్మిది అడుగుల శ్రీ హనుమాన్ విగ్రహాన్ని విద్యుత్ దీపాల కాంతిలో రథంపై శోభాయమానంగా గ్రామంలోని వీధుల గుండా భక్తజన సందోహం మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఊరే కృష్ణయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి చంద్రప్రకాష్ లు పదివేల రూపాయల చొప్పున విరాళాలను అందజేశారు. ఈ ఉత్సవాలలో బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు సోమరాజు ప్రదీప్ కుమార్, బిజెపి ఓబీసీ జిల్లా కార్యదర్శి ఎన్న%శీ% శేఖర్, సముద్రాల నగేష్ , ఉప్పల మోహన్, గోవింద్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద రవి, ఎల్లంకి అశోక్ ,వందనపు ఆంజనేయులు, కడారి సత్యం,కంచుకట్ల సాయి, కంచుకట్ల వినోద్, ఉప్పల యాదయ్య, దాచేపల్లి మధు , భోగరాజు సుదర్శన్,తదితరులు పాల్గొనగా, స్థానిక ఎస్ ఐ. బీమనమోని యాదయ్య పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్సాహంగా లాస్ట్ వర్కింగ్ డే..

**భీమదేవరపల్లిఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలకు మంగళవారం లాస్ట్ వర్కింగ్ డే కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులతో పాటుగా పాఠశాలలకు హాజరయ్యారు. పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటుచేసి విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డులు ఉపాధ్యాయులు అందజేశారు. నేటి నుండి జూన్ 11 వరకు 49 రోజులపాటు విద్యార్థులకు సెలవులు ఉండనున్నాయి. ఈ సందర్భంగా ముత్తారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన జరగనుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. జూన్ 1 నుండి బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 12 న పాఠశాలలు పునః ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియదర్శిని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజు నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గానికి

## మొత్తం (8) మంది అభ్యర్థులు (9) సెట్ల నామినేషన్లదాఖలు..

### నల్గొండ లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 5 వ రోజైన మంగళవారం నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం (8) మంది అభ్యర్థులు (9) సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. వీరిలో ఇద్దరు రాజకీయ పార్టీ అభ్యర్థులు కాగా, మిగిలిన ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు. బి ఆర్ ఎస్ పార్టీ తరపున కంచర్ల కృష్ణారెడ్డి (2) సెట్లు నామినేషన్ దాఖలు చేయగా,ఎస్ జె పి( సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా) తరపున సుంకర లింగయ్య ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థులుగా అఖిల్ సంపంగి (1) సెట్, రేళ్ళ పెద్ద నరసింహారావు (1) సెట్, సుంకరి రమేష్ (1) సెట్, అబ్దుల్ మాలిక్ (1) సెట్, కిన్నెర యాదయ్య (1) సెట్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు (1) సెట్ నామినేషన్లు దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థుల్లో కిన్నెర యాదయ్య ఈ నెల 19న ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసి, తిరిగి ఈరోజు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.నల్గొండ లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన నామినేషన్లను స్వీకరించారు.

## తృటిలో తప్పిన ప్రమాదం - ప్రయాణికులు క్షేమం



**మునగాల,ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున హైదరాబాదు నుంచి అమలాపురం వెళ్తున్న రెయిన్ బో ప్రైవేట్ ట్రావెల్స్ కి సంబంధించిన బస్సు అదుపుతప్పి ఇంటిలోకి దూసుకెళ్లిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సంఘటన జరిగిన స్థలంలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ నుంచి అమలాపురానికి బయలుదేరిన రెయిన్ బో కి చెందిన ట్రావెల్ బస్సు మునగాల మండల కేంద్రం గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలోకి చేరుకోగానే... అకస్మాత్తుగా పశువులు అడ్డు రావడంతో... బస్సు డ్రైవర్ చాకచక్యం ప్రదర్శించి బస్సును మలిపే ప్రయత్నంలో అదుపుతప్పి ఆ పక్కనే ఉన్న ఇంటిలోకి బస్సు దూసుకెళ్లింది. ఆ సమయంలో బస్సులో దాదాపు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదం తర్వాత వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని హుటాహుటిన మరొక వాహనాన్ని ఏర్పాటు చేసి గమ్యస్థానాలనికి పంపించారు. బస్సు అధిక వేగంతో ఉండడంతో ఆ ఇంటి పైన ఉన్న విద్యుత్తు లైన్ వైర్లు తెగిపడిపోవడంతో విద్యుత్ అంతరాయం కలిగింది. డ్రైవర్ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా మాడుగుల ప్రవీణ్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 23 (నినాదం న్యూస్)** ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన మాడుగుల ప్రవీణ్ ను నియమిస్తూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాడుగుల ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా %ఽ% బీసీ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారికి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మనకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్,పురుమల్ల శ్రీనివాస్,జిల్లా ఎమ్మెల్యేలకు, జిల్లా ప్రతినిధులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం...



**కోదాడ,ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రానికి చెందిన అయ్యన్న గారి స్వామి అను వ్యక్తి అదృశ్యమైనట్లు అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... అయ్యన్న గారి స్వామి అనే వ్యక్తి అనంతగిరి మండలం పాలవరం తండాకు తన జెసిబి బండితో వచ్చి, అట్టి తండాలో పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవాడని తెలిపారు. ప్రతిరోజు మాదిరిగానే ఈనెల 22వ తారీఖు పోలవరం తండకు వెళ్లి పని ముగించుకొని అనంతగిరికి వచ్చి తన గదిలో నుండి ఎటో వెళ్లిపోయాడని భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు.

# తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టినోళ్లు నీతులు చెప్పడమా?

కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్): 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కమీషన్లకు కక్కుర్తి పడి క్రిష్ణా జలాల్లో తెలంగాణ వాటాను అక్రమంగా ఏపీకి దోచిపెట్టిన నేతలు కూడా నీటి జలాల పంపిణీపై మాట్లాడటమంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది. జనం నవ్వుకుంటారనే సోయి కూడా లేకుండా అపర మేధావి మాట్లాడుతున్నడు. గోదావరి, క్రిష్ణా జలాలు, ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత కూడా బీఆర్ఎస్ నేతలకు లేదు. మనకు రావాల్సిన నీళ్లను ఏపీకి దోచిపెట్టారు. కమీషన్లకు కక్కుర్తి పడి కట్టిన ప్రాజెక్టులన్నీ కూలిపోతున్నయి. మొన్న కాళేశ్వరం.ఇయాళ పెద్దపల్లి ఓడేడు బ్రిడ్జీ ఇందుకు నిదర్శనం.. బీఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలు, మోసాల పట్ల ప్రజలు విసిగిపోయారు. ఆ పార్టీ నేతలు ఎన్ని మొసలి కన్నీరు కార్చినా, పొర్లు దండాలు పెట్టినా, బస్




యాత్ర కాదు కదా మోకాళ్ల యాత్ర చేసినా జనం నమ్మే పరిస్థితి లేదు. జనమే సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా బీఆర్ఎస్ ను నమ్మడం లేదు. ఈ విషయం కేసీఆర్ కు తెలుసుకాబట్టే ఈనెల 27న బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రచార సభలకే కార్యకర్తలు రావడం లేదు. ఇగ ఆ కార్యక్రమానికి ఎవరు రారని తెలిసే వ్యవస్థాపక దినోత్సవానికి దూరంగా ఉంటున్నారు. జూన్ 4న బీఆర్ఎస్ దుకాణం బంద్ కావడం తథ్యం. కాంగ్రెస్ నేతలు టీవీల్లో బ్రేకింగ్ ల కోసం బీజేపీపైన, నాపైన ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్నారు. మంత్రి పదవిలో ఉన్నామనే సోయి లేకుండా వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు. వినాశకాలే విపరీత బుద్ది. నేను ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని, ప్రభుత్వ విధానాలపైన ప్రశ్నిస్తుంటే వ్యక్తిగత దూషణలు, బూతులు తిట్టడం ఎంత వరకు న్యాయమో విజ్ఞులైన ప్రజలు ఆలోచించాలి. ఇలాంటి చిల్లర మల్లర ఆరోపణలకు స్పందించాల్సిన అవసరం లేదు. ఉన్నత పదవుల్లో ఉన్న వాళ్లు ఇతరులకు ఆదర్శంగా ఉండాలి. సంయమనం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతే ప్రజలు సమయం చూసి కర్రు కాల్చి వాతపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుని హుందాగా వ్యవహరించాల్సిన అవసరం నేతలందరిపైనా ఉంది అన్నారు.

# మహిళా పోలీస్ స్టేషన్లో సీఐ, ఎస్సై లేక ఏఎస్సై నెట్టుకొస్తున్న వైనం

మంచిర్యాల టౌన్ ఏప్రిల్ 23 ( నినాదం న్యూస్ ): మంచిర్యాల మహిళ పోలీస్ స్టేషన్లో ప్రవీణ్ కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు విధులు నిర్వర్తించి పార్లమెంటు ఎలక్షన్ కోడ్ లో భాగంగా వేరొక ప్రాంతానికి బదిలీ అయ్యారు. సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వర్తించిన అధికారి కూడా వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం స్టేషన్ లో ఏఎస్ఐలు రాజేశ్వర్ మరియు రాజన్న విధులు నిర్వహిస్తున్నారు ఇన్చార్జిగా ఎస్ హెచ్ ఓ గా స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లో పునర్విభజన మంచిర్యాల జిల్లా ఏర్పడిన నాటి నుండి మహిళా పోలీస్ స్టేషన్ లో మహిళా అధికారి విధులు ఉన్నతాధికారులు కేటాయించలేదు. మహిళా అధికారులు లేకపోవడం వలన బాధితులు మహిళలు అవడం వలన సమస్యలు పూర్తిగా విన్నవించు కోలేక సందర్భాలు పలుమార్లు ఎన్నో ఉన్నాయి. కొన్ని సందర్భాలలో పురుషాధికారులు ఇతర స్టేషన్లో బాధితులతో అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటనలు జిల్లాలో ఎన్నో ఉన్నాయి. మహిళా అధికారిని నియమించడం వలన బాధితులకు సత్వర న్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం స్టేషన్ లో ఉన్నతాధికారి లేకపోవడం వలన బాధితులు బాధితులు వెనుక తిరుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ని సబ్ ఇన్స్పెక్టర్ ని నియమించవలసిందిగా కోరుతున్నారు

# బస్ స్టేషన్లలో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే క్రిమినల్ చర్యలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 23(నినాదం న్యూస్)ఆర్టీసీ బస్ స్టేషన్ లలో అధిక ధరలకు శీతల పానీయాలు, తాగు నీటి బాటిల్లు విక్రయించే వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెడ్తామని ఆర్టీసి హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ డిపో తనిఖీ కోసం వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వందలాది మంది ప్రయాణికుల నుండి అధిక ధరలపై కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్ అమ్ము తున్నారని ఫిర్యాదులు వచ్చాయని ఎండి సజ్జనార్ జూం కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారని వారి ఆదేశాలమేరకు బస్ స్టేషన్ ఆవరణలోని వ్యాపారులు ప్రయాణికులకు ఎమ్మార్పి కాకుండా అధిక ధరలకు విక్రయించి ఇబ్బంది



పెడితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద గత నెల వరకు 47 లక్షల మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించగా నేడు 55లక్షలకు చేరారని ఆయన అన్నారు.

ఆర్టీసీని అగ్రస్థానంలో నిలపాలి.....

తొలుత మిర్యాలగూడ ఆర్టీసీ డిపో, బస్ స్టేషన్ తనిఖీ అనంతరం డిపోలో మార్చి నెలలో అత్యధిక ఆదాయం సాధించిన కండక్టర్లు, కెఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు 20 మందిని ఈడి పురుషోత్తం ఘనంగా శాలువాలతో సన్మానించి క్యాష్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యే లక్ష్యం కింద నల్లగొండ రీజియన్ లో రూ.8లక్షలు సాధించాలని కోరారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పని చేసి ఆర్టీసీ ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. సమావేశంలో నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్)మాధవి, స్థానిక డిఎం బి. పాల్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ భారతిబాయి, ఎంఎఫ్ పి. యాదగిరిఉన్నారు. అనంతరం డిపోలో మొక్కలు నాటారు.

# రైస్ మిల్లులో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

తుంగతుర్తి,ఏప్రిల్ 23(నినాదం న్యూస్):నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా వాసవి పారా బాయిల్డ్ రైస్ మిల్లులో మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఆదేశం



చారు. మిల్లులలో హమాలీల కొరత లేకుండా మిల్లు యాజమాన్యం చూసుకోవాలని సూచించారు.ధాన్యం దిగుమతిలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న సీఎంఆర్ బియ్యం ను వెంటనే అందించాలని ఆదేశాలు జారీ చేశారు.ఆయన వెంట తహసీల్దార్ బ్రహ్మయ్య,ఏపిఎం శోభ రాణి,మిల్లు యాజమాన్యం తదితరులు ఉన్నారు.

## భాజపా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మూల రాము



భీమదేవరపల్లి ఏప్రిల్ 23 (నినాదం న్యూస్): భారతీయ జనతా పార్టీ యువమోర్చా హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన మూల రామును నియమించినట్లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ నియామక పత్రాన్ని అందజేశారు. మూల రాము మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ పార్టీ ప్రతి బూత్, ప్రతి మండలంలో బలపడుతుందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కై యువత కీలక భూమిక పోషించే విధంగా చూస్తానన్నారు.పార్టీని కింది స్థాయి నుండి బలోపేతం చేస్తామని, జాతీయ బావాలు, దేశభక్తి కలిగిన యువత బీజేపీలోకి రావాలని పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల భరత్, మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో

**- మిర్యాలగూడలో పోరుబాట..**



మిర్యాలగూడ, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) టిఆర్ఎస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన పోరుబాట, పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు టిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే పోరుబాట, పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభ ప్రారంభోత్సవాలను కెసిఆర్ చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీల పేరిట ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండ కట్టేందుకు పోరు బాట కార్యక్రమం... అదేవిధంగా మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల కార్యక్రమాన్ని మిర్యాలగూడ నుండే ప్రారంభించనున్నారు . ఈ సందర్భంగా పట్టణంలో భారీ స్థాయిలో నిర్వహించే రోడ్ షోలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త తిప్పన విజయసింహారెడ్డి, లతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ శాసనసభ్యులు పాల్గొంటారని భాస్కర్ రావు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు పోరుబాట కార్యక్రమం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం, భారీ రోడ్ షో మిర్యాలగూడ బస్టాండ్ వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి రౌండ్ (రాజీవ్ చౌక్) వరకు కొనసాగి అక్కడే పార్టీ శ్రేణుల ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన సభ ను విజయవంతం చేయాలని కోరారు. మిర్యాలగూడ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పట్టణ మరియు అన్నీ మండలాల పార్టీ కమిటీ అధ్యక్షులు,కార్యవర్గం, గ్రామ మరియు టౌన్ వార్డుల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మరియు రైతు విభాగం, మహిళా విభాగం, యువజన విభాగం, విధ్యార్థి విభాగం, బీసీ , స్సీ విభాగం, ఎస్టీ విభాగం, మైనారిటీ, సోషల్ మీడియా పార్టీ అధ్యక్ష, అభిమానులు సకాలములో హాజరై కెసిఆర్ పాల్గొనే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## హనుమాన్ విజయ యాత్రలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు సురేఖ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(నినాదం న్యూస్): హనుమాన్ జయంతి సందర్భంగా మంచిర్యాల పట్టణంలో ఐబి చౌరస్తా నుండి ప్రారంభమైన విశ్వహిందు పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ విజయయాత్రలో మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.శోభ యాత్ర సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శోభాయాత్రలో ఆమె పలువురు మహిళలతో కోలాటంలో పాల్గొని అందరిని అలరించారు.పట్టణంలోని పురవీధుల్లో శోభాయాత్ర శోభాయమానంగా జరిగింది.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం





**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, నాయకులు**
**-సునీత మహేందర్ రెడ్డి**
**-నామినేషన్ సందర్భంగా భారీగా తరలి వెళ్లిన నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు**

**మల్కాజిగిరి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా నేరేడ్ మెట్ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నేరేడ్ మెట్, యాప్రాల్ నుండి 8 బస్సులు, 25 కార్ల లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించు కునేందుకు కృషి చేస్తున్నామని, గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని, ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నినాదాలు ఇచ్చారు. ఈ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, వేముల రాజు, సిహెచ్ మహేష్, నారాయణరెడ్డి, జాన్, కృష్ణ, బాలకృష్ణ,పెద్ద ఎత్తున కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**కాప్రా, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):**
హనుమాన్ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, పలు డివిషన్ లో మంగళవారం పలు ఆంజనేయ స్వామి ఆలయాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం హనుమాన్ భక్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ లు కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి, భక్తులు, తదితరులు పాల్గోన్నారు.

## భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):**
శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ తాడుబందు వీరాంజనేయ స్వామి దేవాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి దంపతులు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు పాల్గొని వీరాంజనేయ స్వామి దర్శించుకొని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ గౌడ్, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్, మేకల రాము యాదవ్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన భాగ్యనగర్ మహిళలు



**కారేపల్లి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాలో మంగళవారం మహిళలు బోనాలు ఎత్తారు.మూడు రోజులుగా తండాలో దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు గ్రామ దేవతలకు బోనమెత్తారు. గ్రామంలో గ్రామ దేవతల ప్రతిష్ట కార్యక్రమం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అలోత్ ఈశ్వరి నందరాజ్ తో పాటు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కారేపల్లి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన సైకిల్ మోటార్ ర్యాలీ కారేపల్లి గ్రామంలో నిర్వహిస్తూ జై శ్రీరామ్, జై శ్రీ హనుమాన్ అంటూ నినాదాలతో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తురక నారాయణ, జంగ వెంకటేశ్వర్లు, పేరున్ని వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు, ఓరుగంటి రాజు, కొండపల్లి ప్రదీప్, యువకులు, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఓటు హక్కు వినియోగంపై చైతన్య యాత్ర చేపట్టడం అభినందనయం.

**- ఉపాధ్యాయుని అభినందించిన కలెక్టర్**



**ఖమ్మం, ఏప్రిల్ 23, ( నినాదం న్యూస్):**
ప్రజాస్వామ్య పతిష్ఠతకు ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరు ఓటువేసేలా, ఓటర్లలో చైతన్యం కొరకు జిల్లా వ్యాప్త యాత్ర చేపట్టడం అభినందనీయమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద ఓటరు చైతన్యం కొరకు కల్లూరు మండలం, చెన్నూరు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు డి. సుధాకర్ రావు చేపట్టిన చైతన్య యాత్రను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఓటు ప్రాముఖ్యత, ఓటరుగా బాధ్యత, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల అంశాలుగా రూపొందించిన పాటలతో ఓటర్లలో అవగాహన చైతన్యం కలగాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటుహక్కు ఉన్న ప్రతి పౌరులు తమ ఓటుహక్కు వినియోగించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ముఖ్య ప్రణాళికాధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వన్ టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో ఎసిపి రవికుమార్ నేతృత్వంలో గంజాయి నిర్మూలనపై కళాశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతు విద్యార్థులు మత్తు పదార్థాలకు ఆకర్షితులు కావొద్దని,అదేవిధంగా ఈవ్ టీజింగ్ లకు పాల్పడకూడదని సూచించారు.ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు చదువు పట్ల తప్ప మరి ఏ ఇతర వ్యసనాలకు గురికాకుండా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కళాశాలకు మంచి కీర్తి ప్రతిష్టలు సాధించి పెట్టేలా ముందుకు సాగాలన్నారు.ముఖ్యంగా విద్యార్థులు సైబర్ క్రైమ్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ముఖ్యంగా చదువుకునే వయసులో చెడు వ్యసనాలకు లోను కాకుండా నిత్యం చదువులోనే కొనసాగాలని,అదేవిధంగా సెల్ ఫోన్ లను చెడిపోవడానికి కాకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ దేవయ్య,ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు గౌసుద్దీన్ అభయహస్తం

**కారేపల్లి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన బట్టు చంద్రకళ, భరత్ నగర్ కాలనీలో మైప్ప వీరయ్య, దాసరి భద్రయ్య కుటుంబానికి మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం సాయంత్రం కురిసిన ఆకస్మిక భారీ తుఫాను ప్రభావంతో బట్టు చంద్రకళ ఇంటి పైకప్పు కూలిపోవడంతో ఇంట్లోని సామాగ్రి మొత్తం తడిసి ముద్దయినాయి.ఆర్థిక పరిస్థితి సరిగా లేని ఆ కుటుంబానికి షేక్ గౌసుద్దిన్ ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. డోంకెన రవీందర్ గౌడ్, ఎండి కలియుల్లా ఖాన్, సోమందుల నాగరాజు, బీసీ కాలనీ సావిత్రి, పెద్దలు సమ్మయ్య, వెంకన్న, నాగేశ్వరరావు, భరత్ నగర్ కాలనీ పెద్దలు ముత్తయ్య, వినోద్, బాలకృష్ణ, భద్రయ్య, మైనార్టీ యువ నాయకులు ఫిరోజ్, అబ్దుల్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ

**-పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు కర్రుకాల్చి వాత పెట్టాలి..**

**-పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



**మంథని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చి అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి హామీలను ఒక్కటి అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మెన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు హరీష్‌రావు ప్రతిపాదనలను ఆమోదిస్తూ పెద్దపల్లి జిల్లా మంథనిలోని ఏఎంసీ మార్కెట్ యార్డులో రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మంథని నియోజకవర్గ ఇంఛార్జి ఓరుగంటి వెంకటరమణారావుతో కలిసి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి కొనుగోలు విధానాన్ని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలు ఇచ్చిందని మరి ఇంకా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు రూ. రూ. 500 బోనస్, రూ. 15వేల రైతు బంధు, రుణమాఫీ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదని, మళ్లీ జనవరి 6వ తేదీన ఓ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో నెల రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పారని అంటే ఫిబ్రవరి 6వ తేదీ వరకు రుణమాఫీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కనీసం రైతు రుణమాఫీ ప్రక్రియను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టక పోవడం బాధకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు ఎక్కువ అయ్యాయన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీళ్లు ఉంచుకొని కూడా రైతులకు నీళ్లు ఇవ్వలేదన్నారు. దీని వల్ల పెద్దపల్లి జిల్లాలోనే వేల ఎకరాల్లో రైతులు వరి పంటను నష్ట పోతే కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఓ మంత్రి రాష్ట్రంలో కేవలం 3వేల ఎకరాల్లో మాత్రమే నష్టం జరిగిందనడం బాధకరమన్నారు. రైతులకు నష్ట పరిహారం ఎగ్గొట్టేందుకు ఇలా తప్పుడు లెక్కలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గంలోనే 3వేల ఎకరాల వరకు నష్ట పోయిన ఆశ్చర్యం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని కానీ ప్రజలు వారిని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. దేశంలో ఇప్పటి వరకు దేవుళ్లపై ఓట్లు పెట్టి హామీలను అమలు చేస్తానని చెప్పిన సీఎంలు లేరని ఆ ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతు బాగు పడితే..దేశం బాగు పడుతుందని భావించి రైతులకు కరెంట్ ఇచ్చి, నీళ్లు ఇచ్చి, పెట్టుబడి ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అన్నారు. గతంలోని బీఆర్ఎస్ పాలనను, ప్రస్తుత కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చేలా, ప్రజలకు సేవ చేసేలా కరు కాల్చి వాత పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదింటి యువతి పెళ్ళికి అండగా ఆర్ష ఫౌండేషన్



**గోదావరిఖని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** స్థానిక గోదావరిఖనికి లో సేవా రంగంలో ఎప్పుడు ముందు ఉండే ఆర్ష ఫౌండేషన్ 30వ డివిజన్ నిరుపేద కుటుంబానికి చెందిన చిలుముల శాంత రాయమల్లు అమ్మాయి పెళ్లి కోసం చేయూతగా 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. దీనితో పాటు పెళ్లి కి తమవంతు సాయంగా ఇంకా వాళ్ల అవసరాలకి అనుగుణంగా సాయం చేయడానికి సిద్ధం గా ఉన్నాం అని ఆర్ష ఫౌండేషన్ అధ్యక్షులు హర్ష తెలియజేశారు. ఇంకా ఈ సేవా సేవా కార్యక్రమంలో గౌతమ్. చిగురుమల్లేష్. దేవి లక్ష్మీ నరసయ్య . విజయ్ వనపాకల. శంకర్ ముదిరాజ్ ఆర్ష ఫౌండేషన్ ఫౌండర్ బూడిద హర్ష వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన



**మంథని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):**
ముత్తారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఓటు హక్కు ప్రాముఖ్యతపై తెలంగాణ సంస్కృతిక సారధి కళాబృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటు- హక్కు ప్రాముఖ్యతపై వివరిస్తూ.. 18 ఏళ్లు నిండిన ప్రతీ పౌరుడు విధిగా ఓటు వేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కును బాధ్యతగా భావించాలని పాటల రూపంలో వివరించారు. ఈకార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, కొండ్ర వెంకన్న గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, జిన్న రమ, కన్నూరి రేణుకలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా జరు గుచున్న శ్రీశ్రీశ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవా లు,హనుమాన్ జయంతి వేడుకలను దేవాలయ వేద పండితులుఅంగరంగవైభవంగానిర్వహి స్తు న్నారు.అలాగే శ్రీ ఉమామహేశ్వర స్వాముల వా రి కళ్యాణం మహోత్సవం,శ్రీ మహమ్మాయిదేవి ఆలయ ప్రాంగణంలో కొలువైయున్న శ్రీ ఆంజనే య స్వాముల వారి జయంతి మహోత్సవం క న్నుల పండుగగా నిర్వహించారు.ప్రతి సంవత్స రం చైత్రమాసంలో జరుగుచున్న ఈ బ్రహ్మోత్స వాలకు తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు శ్రీ మహమ్మాయిదేవి అమ్మవా రిని దర్శించుకుంటారని ఆలయ నిర్వాహ కులు సూచించారు. మంగళవారం శ్రీ మహమ్మాయిదే వి అమ్మవారికి సహస్ర నామ పూజలు,కుంకుమా ర్చనలు, మహాపూర్ణాహుతి హెూమం,మహామం త్రపుష్పం,మహాపడి నైవేద్యం నివేదన కార్యక్ర మాలు, సాంస్కృతిక కార్యక్ర మాలు అలాగే హ నుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి సింధూర పూజ,ఆకు పూజ కార్య క్రమాలు నిర్వహించారు.ఈ బ్రహ్మోత్స వాల ప్రా రంభం నుండి ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు.భక్తులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా సుల్తానాబాద్ సిఐ సు బ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బం దో బస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల య నిర్వాహకులు అధిక సంఖ్యలో భక్తులు పా ల్గొన్నారు.

## పెద్దపల్లిలో 11 నామినేషన్లు దాఖలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 23( నినాదం న్యూస్):**
పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి మంగళవారం 11 నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దూడ మహిపాల్ (రెండవ సెట్) , తాళ్లపల్లి నరేష్ , రాచర్ల రాజేశం, ఇరికిల్ల రాజేష్, కట్కూరి సందీప్ (రెండవ సెట్) , సొల్లు రంజిత్ , యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) అభ్యర్థిగా మోతె నరేష్ (రెండవ సెట్), అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫామ్స్ పార్టీ అభ్యర్థిగా అంబోజు సుమలత, బి.ఎస్.పి పార్టీ అభ్యర్థిగా ఇరుకుల్ల రాజు నర్సయ్య , సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా ములకల కనకయ్య ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరక ముప్పై మూడు మంది అభ్యర్థులు 42 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో గత ఐదు రోజులుగా అత్యం త వైభవంగా జరు గుచున్న శ్రీశ్రీశ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవా లు, హనుమాన్ జయంతి వేడుకలను దేవాలయ వేద పండితులు అంగరంగ వైభవంగానిర్వహిస్తు న్నారు.అలాగే శ్రీ ఉమామహేశ్వర స్వాముల వా రి కళ్యాణం మహోత్సవం,శ్రీ మహమ్మా యిదేవి ఆలయ ప్రాంగణంలో కొలువై యున్న శ్రీ ఆంజనే య స్వాముల వారి జయంతి మహోత్సవం క న్నుల పండుగగా నిర్వహించారు.ప్రతి సంవ త్సరం చైత్రమాసంలో జరుగు చున్న ఈ బ్రహ్మోత్స వాలకు తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు శ్రీ మహమ్మాయిదేవి అమ్మవా రిని దర్శించుకుంటారని ఆలయ నిర్వాహ కులు సూచించారు. మంగళవారం శ్రీ మహమ్మాయిదే వి అమ్మవారికి సహస్ర నామపూజలు, కుం కుమా ర్చనలు, మహాపూర్ణాహుతి హెూమం, మహామం త్రపుష్పం, మహాపడి నైవేద్యం నివేదన కార్యక్ర మాలు, సాంస్కృతిక కార్యక్ర మాలు అలాగే హ నుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి సింధూర పూజ,ఆకు పూజ కార్య క్రమాలు నిర్వహించారు.ఈ బ్రహ్మో త్సవాల ప్రా రంభం నుండి ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు.భక్తులకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా సుల్తానాబాద్ సిఐ సు బ్బారెడ్డి, ఎస్సైఆధ్వర్యంలో బం దో బస్తు నిర్వహించారు.

# 10 సంవత్సరాల బీజేపీ పాలనలో ఏం చేసిందో చెప్పుకునే పరిస్థితిలో లేరు

**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్ ):**
ఇందిరా భవన్ లో డిసిసి అధ్యక్షులు మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ తో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పెద్దల సూచన మేరకు ,పార్టీనాయకత్వం ఏకగ్రీవంగా వెలిచాల రాజేందర్ నామినేషన్ లో పాల్గొన్నాం. మా అభ్యర్థి రాజేందర్ రావు అనీ అధికార ప్రకటన ఈరోజు ,రేపో పార్టీ అభ్యర్థి అధికారిక ప్రకటన వస్తుంది. పార్లమెంట్ ఎన్నికల మొదటి దశ ఓటింగ్ తరువాత నరేంద్ర మోడీ వెన్నులో వణుకు పుడుతుంది.మొదటి దశ ఎన్నికల లో బిజెపి బలహీనంగా వున్నదని తెలుగు రాష్ట్రాలపై నేతలు దృష్టి పెట్టారు.దేశంలో ఉన్న సంపద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంపద నేరుగా ముస్లిం లకు పంచుతారని మోది ప్రజలకు అపోహ కలిగిస్తుంది బిజెపి ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే పాంచ్ న్యాయ్ లో దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని మా పార్టీ చెప్పింది.దేశం లో వెనుక బడిన వర్గాలకు, కులాలకు కుల గణన జరిగితే ఎస్సి, ఎస్టీ ,బీసీ లకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ భావించి కుల గణన చేస్తా మని మా నాయకుడు రాహుల్ గాంధీ చెప్పారు.కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ప్రజల ఇల్లు గుంజుకుంటారు. మీ బంగారం, మీ సంపద గ ం జు క ం టా ం ని మాట్లాడుతున్నారు.అసత్య ప్రచారం చేస్తున్నాడు.దేశ జనాభా కి న్యాయకత్వం వహించాల్సిన వ్యక్తి దేశ సార్వభౌమత్వానికి విఘాతం కలిగిస్తున్నారు. అందుకని దీని మిద సుప్రీం కోర్టు సుమోట గా స్వీకరించాలి.. దీని మీద విచారించాలని కోరుతున్నాను. బిజెపి అనుసరిస్తున్న విధానం కరీంనగర్ లోక్ సభ ప్రజలు ఆలోచించాలి భారతదేశం లో కాంగ్రెస్ 50-60 సంవత్సరాలు దేశంలో పాలించింది.దేశంలో ఏ మతస్థులకు కూడా అన్యాయం జరిగేలా వ్యవహరించలేదు.అన్ని మతాలకు, కులాలకు అందరికీ అన్నీ వర్గాల న్యాయం జరిగే ప్రయత్నం చేసింది.దేశం లో 85 శాతం ఉన్న హిందువులకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందా..? వారికి వ్యతిరేకంగా ఏమైనా నిర్ణయం తీసుకుందా.చెప్పలన్నారు.మోడీ ని అడుగుతున్న దేశంలో ఉన్న ప్రజలకు హిందువులకు మరింత మేలు జరుగుతుందని ,మరింత మార్పు జరుగుతుందని నమ్మి 30 సంవత్సరాల తరువాత ఎవరి సహకార లేకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే మెజారిటీ మీకు ఇచ్చారు.నేను కూడా హిందువుని.ఈ దేశంలో ఉన్న హిందువులకు ప్రత్యేకంగా మీరు తీసుకున్న నిర్ణయం ఎంటి ప్రత్యేకించి హిందువులకు రక్షణ , హిందువులకు ఇచ్చిన ఆర్థిక , రాజకీయ , సామాజిక ఈ సమాజంలో వారి భాగస్వామ్యం ఏం ఇచ్చారు.2010 లో జన గణన బయటపెట్టాలని డిమాండ్ చేస్తే సుప్రీం కోర్టు లో అఫిడవిట్ దాఖలు చేసి బలహీన వర్గాలకు అన్యాయం చేసిన వారు మీరు కాదా,బడా వ్యాపారస్తుల పార్టీ. బీజేపీ పేదలకు దళితులకు ,బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేక పార్టీ.బిజెపి అన్నారు.ఫ్యూడల్ మనస్తత్వం ఉన్న పార్టీ బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వ అయంలో ఐ ఐ టీ లొ చదువుకున్న వందల మంది హిందువులు ఈ ప్రపంచంలోనే ఉన్నారు.ఇంటింటికీ నరేంద్ర మోడీ ఫోటోలు చూపెట్టి ఓట్లు అడుగతలేరు.ఇంటింటికీ రాముడి ఫోటోలు చూపెట్టి..గోడలకి రాముడి పేర్లు రాసి ,అక్షింతలు పంచుతూ రాసి ఓట్లు అడుగుతున్నారు.తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు.. కచ్చితంగా ఆలోచన చేస్తారు ప్రజాస్వామ్య బద్ధంగా అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసింది.మన్మోహన్ సింగ్ గతంలో ఎస్సి, ఎస్టీ ,బీసీ ,మైనార్టీలకు న్యాయం జరగాలని మాట్లాడిన మాటలను వక్రీకరిస్తున్నారు..దేశ సార్వభమత్రాన్వికి సంబంధించి దేశ ఐక్యతకు ఇందిరా గాంధీ , రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారు.మీ పార్టీ ఏమి చేసిందో చెప్పాలి మా లీడర్ రాహుల్ గాంధీ ,మీ టీం లీడర్ మోడీ..మీ టీం కి ఒక్కడే లీడర్ .మా టీం మాది ఇండియా కూటమి. సుష్మా స్వరాజ్,మురళీ మనోహర్ జోషి ,అరుణ్ జైట్లీ ఎలా చనిపోయారని నేను అడగడం లేదు.మీరు చెప్పాలి ఆరోగ్య శ్రీ 10 లక్షలు ,మహిళలకు ఉచిత బస్సు,500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం .నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తాం.ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం.వచ్చే వర్షాకాలపు పంటకి 500 బోనస్ ఇస్తున్నాం.వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకెళ్తాము.బీజేపీ , బిఆర్ఎస్ లలో ఉన్న ప్రజాస్వామ్య వాదులు కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వండి.నాకు ఎవరితో విబేధాలు లేవని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు మాజీ శాసనసభ్యులు కోడూరు సత్యనారాయణగౌడ్ ఆరేపల్లి మోహన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వైద్యుల అంజన్ కుమార్ ఏం డి తాజ్ కర్రసత్య ప్రసన్న రెడ్డి పడాల రాహుల్ పులి ఆంజనేయులు గౌడ్ మునిగంటి అనిల్ కొరివి అరుణ్ కుమార్ తదితరులతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ కు రైతుల ఓట్లు అడిగే హక్కు లేదు

**కరీంనగర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్ ):**
డిసెంబర్ కల్లా రైతుకు రెండు లక్షల రుణ మాఫీ వడ్లకు 500 బొనస్ , ఎకరాకు 15 వెలు రైతు భరోసా ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక మొండి చెయ్యి చూపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రైతుల ఓట్లు అడిగే హక్కు లేదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి దుయ్యబట్టారు.బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన గంగాధర మండల కేంద్రంలో జరిగిన కరీంనగర్ పార్లమెంటు రైతు సమ్మేళనం లో ఆయన మాట్లాడుతూ,,77 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో రైతుల భూములను పాస్ బుక్కులో నమోదు చేయని కాంగ్రెస్ తెరాస పార్టీ అభ్యర్థులు గ్రామ గ్రామాన ముక్కు భూమికి రాసి ముందు ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు.రైతులకు చెందవలసిన కోట్లాది రూపాయల యూరియా ను సాక్షాత్తు నాటి కాంగ్రెస్ నాయకుడు ప్రధాని పీవీ నరసింహా రావు కుమారుడు యూరియా కుంభ కోణం కు పాల్పడి జైలుకు వెళ్లిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉన్నదన్నారు.వర్షాకాలం పండిన వడ్లకి డిసెంబర్ నెలలో 500 బోనస్ ఇస్తానని,రెండు లక్షల రుణ మాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు ఎందుకు వేయాలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ అభివృద్ధి పనులను బండి సంజయ్ గారు తెచ్చి ప్రారంభిస్తే వాటిని తాను తెచ్చానని వినోద్ రావు గారు చెప్పుకోవడం హాస్యాస్పదమని తెరాస నాయకులు కరీంనగర్ లో భూ కబ్జాలకు పాల్పడ్డ రౌడీ షీటర్లని ధరణి పేరుతో రైతులనుంచి గుంజీన లంచాలు వాపస్ ఇచ్చి ప్రచారానికి రావాలన్నారు.తాలు తరుగు పేరుతో రైతుల కల్లాల,వద్ద దోచుకున్న బందిపోటు దొంగలకు వినోద్ రావు, కేటిఆర్ కేసీఆర్ నాయకులని ఆయన విమర్శించారు.దశాబ్దాల పాటు పరిపాలించి రైతులకు ఆన్యాయం చేసి దోచుకున్న తెరాస కాంగ్రెస్ నాయకుల ను చింత బరిగెలతో ప్రజలు తరుము తారని ఆయన హెచ్చరించారు. బీజేపీ కిసాన్ మోర్చా శ్రేణులు గ్రామ గ్రామాన మోడీ రైతులకు,ఎకరాకు 30 వేల ఎరువుల సబ్సిడీ, ప్రతి రైతుకూ ఆరు వేల కిసాన్ నిది నాణ్యమైన విద్యుత్తు, పంటల మద్దతు ధర పదేళ్లలో 50 శాతం పెంచిన విషయం రామగుండం లాంటి ఒక్కో ఎరువుల కర్మాగారాన్ని 6500 కోట్ల తో పునరుద్ధరించిన విషయం రైతులకు తెలియ చేసి సమీకరించాలని కోరారు.రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా తెరాస ప్రభుత్వం రైతులను వేధిస్తే తెరాస కార్యకర్తల రాళ్ళ దాడులు ఎదుర్కుంటూ రైతుల కోసం పోరాడిన రైతు నాయకుడు మోడీ గారి అభివృద్ధి కార్యక్రమాలు12 వేల కోట్లతో నిర్వహించిన బండి సంజయ్ కుమార్ కు మూడు లక్షల మెజారిటీ తో గెలిపించేలా బీజేపీ కిసాన్ మోర్చా శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ బీజేపీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, నాయకులు పెరుక శ్రవణ్, అన్నాడి రాజిరెడ్డి, కృష్ణస్వామి, కోడిపల్లి గోపాల్ రెడ్డి, సత్తు తిరుమల రెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి, మోతే గంగారెడ్డి, చింతపల్లి మోహన్ రావు వైద రామానుజం, ఉప్పు రాంకిషన్, తుం నారాయణ ,కొలా అశోక్, రెండ్ల రాజిరెడ్డి, రేకుల రవీందర్ రెడ్డి, ఒంటెల కరుణాకర్ రెడ్డి రెండ్ల శ్రీనివాస్, సమ్మిరెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, మల్యాల వినయ సాగర్, సత్యనారాయణ రెడ్డి, తాళ్ళ రాజశేఖర్, దేశెట్టి శ్రీనివాస్, పెంచల రాములు, ఆకుల మనోహర్, కట్ల శ్రీనివాస్, రాజిరెడ్డి, గుర్రం కమలాకర్ రెడ్డి, దాసరి ఆంజనేయులు, పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ గెలిస్తేనే మా బ్రతుకులు మారుతాయి



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ ఎంపీగా విద్యావంతుడు ప్రజల బాధలు ప్రయివేట్ ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వ్యక్తి అయినటువంటి బోయినపల్లి వినోద్ కుమార్ గెలిస్తేనే తమ బ్రతుకుల్లో చీకటి తొలిగి కొత్త వెలుగులు వస్తాయని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోదన్ననే ఎంపీగా గెలిపిస్తామని ఊరూరా తిరిగి ప్రజలను చైతన్యం చేస్తామని ప్రయివేట్ విద్యాసంస్థల 40 వేల మంది ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు తెలిపారు.మంగళవారం కరీంనగర్ లోని మైత్రి హోటల్ లో ట్రస్మా ముఖ్య సలహాదారుడు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విద్యా పన్ను కట్టడం జరుగుతుందని, ఇప్పటి వరకు 11 లక్షల వేల కోట్లు విద్యాపన్ను రూపంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేశాయని పేర్కొన్నారు.ఈ పన్ను ద్వారా వసూలు చేసిన డబ్బులు విద్యా వ్యవస్థకు ఖర్చు పెట్టాలని అన్నారు.ప్రయివేట్ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు 10లక్షల ఇన్సూరెన్స్ తో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.చాలీచాలని వేతనాలతో ప్రయివేట్ ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.2018లో కరీంనగర్ ఎంపీగా ఉన్న బోయినపల్లి వినోద్ కుమార్ గారు చట్టం కోసం పార్లమెంటు లో ప్రయివేట్ బిల్లుకు ప్రతిపాదన చేశారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా హెల్త్ రీయింబర్స్ మెంట్ కల్పించాలని పేర్కొన్నారు.దేశంలోని 18 లక్షల మంకి ఎన్ఐ ఓఎస్ ద్వారా డీఎల్ఈడీ అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేణుగౌడ్, రమేష్, రవిందర్ రెడ్డి, మధుసూదన్, రవి, రాజుయాదవ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే కేసులు నమోదు చేస్తాం.

**-ఇతరుల ప్రాణ నష్టానికి రైతులు కారణం కాకూడదు.**
**-జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి.**





**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలోని ప్రధాన రహదారులతో పాటు వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులపై వడ్లను ఆరబోస్తే రైతులపై కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. మంగళవారం ఆయన జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులను పరిశీలించి రోడ్లపై వడ్లను ఆరబోసిన రైతులకు పలు సూచనలు చేశారు. మీరు మీ పంటను రోడ్లపై ఆరబోయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ ప్రమాదాల వలన కొంతమంది చనిపోవడం మరికొంతమందికి తీవ్ర గాయాలు అవుతున్నాయని దీని ద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా రాత్రిపూట మీరు రోడ్లపై వడ్లను ఆరబోసి వాటిపై పాలిథిన్ కవర్ కప్పి వాటి మీద బండలను పెట్టడంతో చీకట్లో కనబడకుండా ద్విచక్ర వాహనదారులు ఆ బండల పైకి వెళ్లి ప్రమాదానికి గురై చనిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అంతేకాకుండా గాయాలైన వారు కూడా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని అన్నం పెట్టే రైతులు ఆలోచించి ఇలాంటి అనాలోచిత పనులు చేయకుండా ఖాళీ స్థలంలో పాలిథిన్ కవర్లను వేసుకొని మీ ధాన్యాన్ని ఆరబోసుకోవాలని రైతులకు సూచించారు. మండల పరిధిలోని రైతులెవరైనా రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఈ విషయంలో పోలీసులకు సహకరించి ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు.